చట్టాలపై అందరికీ అవగాహన ఉండాలి

అంగన్‌వాడీటీచర్లకు చట్టాలపై అవగాహన కల్పిస్తున్న జిల్లా లీగల్ అథారిటీ సర్వీసెస్ సీనియర్ సివిల్ జడ్జి కిరణ్

మల్కాజిగిరి, జనవరి 28: చట్టాలపై అందరికీ అవగాహన ఉండాలని జిల్లా లీగల్ అథారిటీ సర్వీసెస్ సీనియర్ సివిల్ జడ్జి కిరణ్ అన్నారు. మంగళవారం అల్వాల్ సర్కిల్ ఇందిరానగర్ లోని కమ్యూనిటీహాల్‌లో అల్వాల్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో లైంగిక వేధింపులు, చట్టాలపై అంగన్ వాడీ టీచర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి కిరణ్ మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపులను అరికట్టడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి కార్యాలయంలో ప్రత్యేక కమిటీ ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీనివాస్, ప్రితం తదితరులు పాల్గొన్నారు.

ప్రతివార్డులో నూతన వీధిదీపాలు ఏర్పాటు

హెచ్‌బీకాలనీ మెయిన్‌రోడ్డులో కొత్తగా వీధిదీపాలు ఏర్పాటు చేస్తున్న ఎల్లక్టికల్ సిబ్బంది, పరిశీలిస్తున్న కార్పొరేటర్ ప్రభుదాస్, డీఈఈ రవీంద్ర

మల్లాపూర్, జనవరి 28: మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ పరిధిలోని కాలనీల్లోని వీధిదీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటున్నామని కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని హెచ్‌బీకాలనీ మెయిన్‌రోడ్డులో వెలుగని విద్యుత్ దీపాలు ,విద్యుత్‌దీపాలు లేని స్తంభాలకు విద్యుత్ లైట్ల ఏర్పాటు పనులను ఎల్‌బీనగర్ ఎలక్ట్రికల్ ఈఈ పున్నానాయక్, డీఈఈ రవీంద్రతో కలిసి పరిశీలించారు. ఈ కేటగరీలో ప్రతి డివిజన్‌కు 75 కొత్త విద్యుత్‌లైట్లు మంజూరైనట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్‌లైట్ల ఇన్‌చార్జి రాజు పాల్గొన్నారు.

ఈఎస్ఐ సొసైటీ ఏర్పాటు నిలిపివేయాలి

నాచారం ఈఎస్ఐ ఆసుపత్రి ఎదుట నిరసన తెలుపుతున్న డాక్టర్లు , సిబ్బంది.

రామంతాపూర్,జనవరి 28: రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న తెలంగాణ ఈఎస్ఐని కేంద్ర ప్రభుత్వం ఈఎస్ఐ సొసైటీ ఏర్పాటు చేయాలన్న ప్రయత్నం నిలిపివేయాలని కోరుతూ మంగళవారం నాచారం ఈఎస్ఐ ఎదుట ఈఎస్ఐ జేఏసీ నల్ల బ్యాడ్జీలు ధరించిఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించాలని చూస్తుందన్నారు. ఉద్యోగులకు వ్యతిరేకంగా పనిచేస్తుందన్నారు. ముఖ్యమంత్రి ఈ చర్యలను వ్యత్తిరేకించాలన్నారు. ఈ కార్యక్రమంలో శీనయ్య,మొహతాడ,డాక్టర్ వెంకటేశ్‌బాబు, విక్టోరియా,ధనరామ్,కృష్ణ,డాక్టర్ విజయ్‌కుమార్ ,డాక్టర్అరుణ్ బాబు,సుధాకర్,రాచన్న,భాను పాల్గొన్నారు.

నీటి సరఫరాను మెరుగుపరుస్తాం..

కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డికి వినతిప్రతం అందజేస్తున్న స్థానికులు

మల్కాజిగిరి, జనవరి 28: ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తామని అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం అల్వాల్ డివిజన్ వాసవి ఎన్‌క్లేవ్‌లోని శిథిలావస్థకు చేరిన వాటర్ ట్యాంక్‌ను తొలగించాలని కార్పొరేటర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నీటికి ఇబ్బందులు కలుగకుండా సరఫరాను మెరుగుపరుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ ప్రశాంతి, వాటర్ వర్క్స్ ఆఫీసర్ కృష్ణమాచారి, విజయరామరావు, సురేందర్ రెడ్డి, కృష్ణారెడ్డి, రమేష్, బలవంత రెడ్డి, మహేందర్ రెడ్డి, సుమంత్, జ్యోతి, జయ, అరుణ పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలను తొలగించాలి

చర్లపల్లి, జనవరి 28 : చర్లపల్లి డివిజన్ పరిధిలో రోజురోజుకు అక్రమ నిర్మాణాలు పెరిగిపోతున్నా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడంతో విఫలమవుతున్నారని చర్లపల్లి కాలనీల సమాఖ్య అధ్యక్షుడు ఎంపెల్లి పద్మారెడ్డి పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని కుషాయిగూడ శివసాయినగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో సిబ్బంది పర్యవేక్షణలోనే అక్రమ నిర్మాణాలు జరుతున్నాయని ఆయన ఆరోపించారు. డివిజన్ పరిధిలోని చర్లపల్లి ఇండిరాగృహ కల్ప కాలనీలో నిబంధనలకు విరుద్ధంగా రాత్రికిరాత్రే మూత్రశాలలను తొలగించి అక్రమ నిర్మాణం చేపడుతున్నా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు దృష్టి సారించి అక్రమ నిర్మాణాలను గుర్తించి తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

చర్లపల్లి డివిజన్ ఇందిరా గృహకల్ప కాలనీ ఆవరణలో వెలిసిన అక్రమ నిర్మాణం



సంక్షేమ పథకాల కోసం దరఖాస్తు చేసుకోవడానికి జవహర్‌నగర్ కార్పొరేషన్ కార్యాలయానికి వచ్చి బారులు తీరిన ప్రజలు

ప్రజాపాలనలో ప్రజలు అయోమయం

పథకాల కోసం కార్పొరేషన్ ఎదుట బారులు తీరిన దరఖాస్తుదారులు

జవహర్‌నగర్, జనవరి28: ప్రజాపాలనలో ప్రజలు అయోమయానికి గురవుతున్నారు. జవహర్‌నగర్ కార్పొరేషన్‌లో సంక్షేమ పథకాల కోసం ప్రజలు మంగళవారం బారులు తీరారు. ప్రభుత్వం రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లకోసం సర్వే నిర్వహించి... వార్డు సభలు కూడా ఏర్పాటు చేశారు. వార్డు సభల్లో మున్సిపల్ అధికారులు ప్రజలకు సరైన అవగాహన కల్పించకపోవడంతో కార్పొరేషన్‌కార్యాలయానికి ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావడంతో తోపులాట చోటుచేసుకుంది. పథకాలపై అధికారులు ప్రజలకు వివరించడంలో అహసనం ప్రవర్తించారు. ప్రజాపాలనలో రోడ్లపై ఎన్ని సార్లు కాంగ్రెస్ ప్రభుత్వం తిప్పుకుంటుందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

అర్హులకు పథకాలు అందుతాయి
డాకునాయక్ కమిషనర్ జవహర్‌నగర్

అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందుతాయని కమిషనర్ డాకు నాయక్ అన్నారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవద్దని సర్వే ప్రకారం పేదలకు పథకాలు అందుతాయని వివరించారు.రేషన్‌కార్డులు(7645) ఇందిరమ్మ ఇండ్లు (17177) కోసం ప్రజలు ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నారని, ప్రతి ఒక్కరికి వస్తాయన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి



ఘట్‌కేసర్ మున్సిపాలిటీ మాజీ పాలకవర్గ సభ్యులను సన్మానించి అభినందిస్తున్న మాజీ మంత్రి మల్లారెడ్డి.

ఘట్‌కేసర్, జనవరి28: బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, గ్రామాల అభివృద్ధి జరిగిందని, నేడు మాటలు తప్పా పనులు జరగటం లేదని మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో మున్సిపల్ పదవి కాలం ముగిసిన బీఆర్ఎస్ పార్టీ మాజీ వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, సహకార సంఘం డైరెక్టర్ రేసు లక్ష్మారెడ్డి, మాజీ కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్ రెడ్డి, కొమ్మగోని రమాదేవి మహిపాల్ గౌడ్, బండారి ఆంజనేయులు గౌడ్, కొమ్మిడి అనురాధ రాఘవరెడ్డి, హేమలత గోపాల్ రెడ్డి, షేక్ జహంగీర్, బేతాళ నర్సింగ్ రావు, కో ఆప్షన్ సభ్యులు పల్లె అరుణ, బొట్టు అరుణ కృపానిధి, షౌకత్ మియా, బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ మేకల నర్సింగ్ రావు, నాయకులు ప్రేమలత, విమల, శేఖర్, బాబురావు, పల్లె విజయ్, యాదిరెడ్డి, సంజయ్, సలీం మాజీ మంత్రి మల్లారెడ్డిని కలిశారు. పదవి కాలం ముగిసిన వైస్ చైర్మన్, కౌన్సిలర్లను మల్లారెడ్డి శాలువాలతో ఘనంగా సన్మానించారు. పదవి ఉన్నా లేకున్న ప్రజాక్షేత్రంలో ఉన్నప్పుడే నాయకులకు గుర్తింపు ఉంటుందన్నారు.

ప్రజా సంక్షేమం కోసం తాను ఎల్లప్పుడు అండగా ఉంటానని, అభివృద్ధి పనుల నిమిత్తం తన సహకారం తప్పక ఉంటుందని చెప్పారు. అర్హులందరికీ పథకాలు వర్తించేలా నిరంతరం కృషి చేస్తు ప్రజాక్షేత్రంలో ఉండాలని సూచించారు.

రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించాలి

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా

అధికారులకు అదనపు కలెక్టర్ రాధికా గుప్తా ఆదేశం

మేడ్చల్ కలెక్టరేట్, జనవరి 28: రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించాలని, అందుకు సదస్సులు నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో మంగళవారం అదనపు కలెక్టర్ అధ్యక్షతన జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోడ్లపై ప్రమాదాలు తగ్గించడానికి పోలీసులు చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో అదనపు కలెక్టర్ చర్చించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ, ఏసీపీ, మున్సిపల్ కమిషనర్లు, డిప్యూ టీ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి

కీసర: రోడ్డు భద్రత నిబంధనలను పాటిస్తే ప్రయాణికులు ఇంటికి సురక్షితంగా చేరుకుంటారని ఎస్సై వెంకటేశ్ అన్నారు. కీసరగుట్ట కమాన్ వద్ద మంగళవారం పోలీసులు వాహ నాల తనిఖీ చేపట్టారు. వాహనాలకు సంబంధించి లైస్సెన్, ఆర్సీలు

కీసరగుట్ట కమాన్ వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్సై వెంకటేశ్

ఎస్సై పరిశీలించారు.

పాలిటెక్నిక్ విద్యార్థులకు అవగాహన

రామంతాపూర్: రోడ్డు సేఫ్టీపై మంగళవారం రామంతాపూర్ ప్రభుత్వం పాలిటెక్నిక్ విద్యార్థులకు ఉప్పల్ ట్రాఫిక్ సీఐ లక్ష్మీ మాధవి అవగాహన కల్పించారు. రోడ్డు దాటేప్పుడు విద్యార్థులు ట్రాఫిక్ రూల్స్ పాటించాలన్నారు. డ్రైవింగ్, ట్రిబుల్ రైడింగ్ చేయవద్దన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ రమేశ్ ,ఆర్ ఎస్ఐనరేశ్,సిబ్బంది పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనపై దృష్టి

అభివృద్ధి పనులకు మేయర్ విజయలక్ష్మి శంకుస్థాపన

చిలుకానగర్‌లో గ్రేవ్ యార్డుకు శంకుస్థాపన చేసిన నగర మేయర్ గద్వాల విజయ లక్ష్మి.

రామంతాపూర్,జనవరి 28: గ్రేటర్‌లో ప్రజలకు మౌలిక వసతులు కల్పించేందుకు ఫోకస్ పెట్టినట్లు మేయర్ గద్వాల విజయ లక్ష్మి స్పష్టం చేశారు. మంగళవారం ఉప్పల్ లోని చిలుకానగర్‌లో సుమారు రెండుకోట్ల వ్యయంతో కూడిన మోడల్ గ్రేవ్ యార్డును డిప్యూటీ మేయర్ శ్రీలతా శోభన్‌రెడ్డి,జోనల్ కమిషనర్ హేమంత్‌కేశవ్‌పాటిల్, కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీన్‌తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా పిస్తాహౌస్ వద్ద ఫుట్ ఓవర్‌బ్రిడ్జితోపాటు అక్కడ ఉన్న ఖాళీ స్థలంలో పార్కు అభివృద్ధికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. బ్యాంక్ కాలనీలో ఓపెన్ డ్రైనేజీ స్థానంలో బాక్స్ డ్రైనేజీ పనులను నిధులు ఇవ్వాలని మేయర్‌ను కార్పొరేటర్ కోరగా అవసరమైన నిధుల కోసం ప్రతిపాదలను పంపాలని అధికారులను ఆదేశించారు. బోడుప్పల్ నుంచి వస్తున్న స్ట్రామ్ వాటర్ వల్ల కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారని మేయర్‌కు చెప్పగా చర్యలు తీసుకుంటామన్నారు. నాచారం చెరువు ఓవర్ ఫ్లో నీరు,అజాం పూర్ అలకాపురి నార్త్ కాలనీ పార్కుకు అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు.

ఇవే కాకుండా డివిజన్‌లో అనేక సమస్యలను కార్పొరేటర్ మేయర్ దృష్టి కి తెచ్చారు. అన్ని సమస్యలపై చర్యలు తీసుకుంటామని మేయర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో జోనల్ ఎస్ఈ నిత్యానంద,ఉప్పల్ సర్కిల్ డీసీ ఆంజనేయులు, జోనల్ జాయింట్ కమిషనర్ కృష్ణవేణి,తదితరులు పాల్గొన్నారు.

'హెచ్చరిస్తున్నా'.. భయమేలేదు..

హెచ్చరిక బోర్డు ఉన్నా... చెత్తను వేస్తూ పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్న ప్రజలు

జవహర్‌నగర్, జనవరి 28: చెత్త వేయవద్దు... రూ. 1000 జరిమానా విధిస్తామని ప్రభుత్వం హెచ్చరిక బోర్డు పెట్టినా పట్టనట్టు వ్యవహరిస్తున్నారు ప్రజలు.

జవహర్‌నగర్ కార్పొరేషన్ బీజేఆర్‌నగర్ ప్రధాన చౌరస్తాలో ప్రజలు చెత్తను తీసుకువచ్చి రోడ్డుపైనే పారబోస్తున్నారు. కూడలిలోనే చెత్తను వేయడంతో విద్యార్థులు, వాహనాదారులు చెత్త వాసన భరించలేకపోతున్నారు. ప్రజలను చైతన్యం చేయడంలో మున్సిపల్ అధికారులు పూర్తిగా విఫలమయ్యారు చెత్తను తొలగించిన దుర్వాసన నుంచి ప్రజలను కాపాడాలని బీజేఆర్‌నగర్ వాసులు కోరుతున్నారు.

క్యూబాపై ఆంక్షలు ఎత్తివేయాలి

విద్యార్థులకు పుస్తకాలను బహూకరిస్తున్న ఏఐపీఎస్‌వో రాష్ట్ర సమన్వయ ప్రధాన కార్యదర్శి కేవీఎల్

శామీర్‌పేట, జనవరి 28: క్యూబా దేశంపై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ విధించిన ఆంక్షలను ఎత్తివేయాలని అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం జాతీయ స్థాయిలో పోరాటం చేస్తున్నదని ఏఐపీఎస్‌వో రాష్ట్ర సమన్వయ ప్రధాన కార్యదర్శి కేవీఎల్ తెలిపారు. శామీర్‌పేట ఎస్‌పీఆర్ కళాశాలలో అఖిల భారత సంఘీభావ సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో 'ప్రపంచ శాంతి-విద్యార్థుల పాత్ర' అనే అంశంపై జిల్లా కార్యదర్శి నరేంద్ర ప్రసాద్ అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యూబాను టెర్రరిస్ట్ దేశాల జాబితా నుంచి బైడెన్ తొలగిస్తే ట్రంప్ దురుద్దేశ పూర్వకంగా క్యూబాకు వ్యతిరేక చర్యలు తీసుకుంటున్నారన్నారు. దీన్ని అఖిల భారత శాంతి సంఘీభావం సంఘం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ప్రపంచంలో యుద్ధం, తీవ్రవాదం, టెర్రరిజం, హింసావాదం, మతోన్మాదం, ఆయుధ పోటీ చాలా ప్రమాదకరమని, యుద్ధాల వల్ల వేలాది మంది ప్రాణాలను కోల్పోతున్నారని, భారీగా ఆస్తి నష్టం జరుగుతుందన్నారు. విద్యార్థులు శాంతి కోసం పోరాటా చేయాలన్నారు. విద్యార్థులు పోరాటాలతో ఎన్నో సమస్యలకు పరిష్కారం లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమన్వయ ప్రధాన కార్యదర్శి ఉమా మహేశ్, నాయకులు రవి కిషోర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కళాశాలకు విద్యార్థులు అఖిల భారత సంఘీభావ సంఘంలో చేరారు.

నేడు రక్తదాన శిబిరం, అన్నప్రసాద వితరణ

కాప్రా, జనవరి 28: ప్రముఖ పారిశ్రామికవేత్త,అందరికీ ఆత్మీయుడు, ఆపద్భాంధవుడు, ఇటీవల మృతిచెందిన మన్నె సుబ్రహ్మ ణ్యం జయంతి సందర్భంగా కుషాయిగూడ ఇండస్ట్రియల్ క్యాంటీన్ ఆవరణలో బుధవారం ఉదయం 10 గంటలకు రక్తదాన శిబిరం, మధ్యాహ్నం ఒంటిగంట నుంచి అన్నప్రసాద వితరణ, సహపంక్తి భోజన కార్యక్రమం ఏర్పాటు చేశామని మన్నె సుబ్రహ్మణ్యం అభిమానులు, శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయాలని మన్నె సుబ్రహ్మణ్యం మిత్ర బృందం ప్రతినిధులు కోరారు.

రేపటి నుంచి శ్రీవారి బ్రహ్మోత్సవాలు

మల్లాపూర్, జనవరి 28 : ఈనెల 30వ తేదీ నుంచి ఫిబ్రవరి 7వ తేదీ వరకు మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ మంగపురం కాలనీలోని శ్రీ వేంటేశ్వర ఆలయ శ్రీవారి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ ఆలయం నిర్మాణం 50 సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా వైభవంగా బ్రహ్మోత్సవాలను కుంభాభిషేకం, శ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో దివ్య మంగళ శాసనములతో బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తామన్నారు.భక్తులు పాల్గొనాలని ఆయన కోరారు.

మేస్త్రీపై కేసు

ఘట్‌కేసర్, జనవరి 28: బాలకార్మికుడితో తాపీ పనులు చేయిస్తున్న ఓ మేస్త్రీపై కేసు నమోదైన ఘటన ఘట్‌కేసర్ పోలీసు స్టేషన్ పరిధిలో మంగళవారం జరిగింది. ఎస్సై జి నర్సింహ కథనం ప్రకారం...ఘట్‌కేసర్ పట్టణంలో ఆపరేషన్ స్మైల్‌లో భాగంగా తనిఖీ చేపట్టగా పట్టణానికి చెందిన చందు అనే మేస్త్రీ గృహనిర్మాణ పనులలో ఓబాలకార్మికుడి(15)తో పనులు చేయిస్తుండగా గుర్తించినట్లు చెప్పారు. బాలకార్మికుడితో పనులు చేయిస్తున్న మేస్త్రీ చందుపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. బాల కార్మికున్ని అదుపులోకి తీసుకుని నగరంలోని జువైనల్ హోంకు తరలించి కేసు దర్యాప్తు చేన్నట్లు పోలీసులు తెలిపారు.

విద్యార్థినులను కంటికి రెప్పలా చూడాలి

బాలికల గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ

కీసరలోని బాలిక గురుకుల పాఠశాలలో విద్యార్థినుల సమస్యల అడిగి తెలుసుకుంటున్న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా

కీసర, జనవరి 28: మహాత్మా జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాలల్లో మెరుగైన వసతులు సమకూర్చాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా అధికారులను ఆదేశించారు. దమ్మాయిగూడ మున్సిపాల్టీ పరిధిలోని పాత కలక్టరేట్ కార్యాలయంలోని మహాత్మా జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాలను మంగళవారం రాత్రి ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురుకులంలో నేరుగా విద్యార్థినులు చదువుకుంటున్న స్టడీరూంకు వెళ్లి వారిని వారు పరిశీలించారు. గురుకులంలో ఎలాంటి ఇబ్బందులు, సమస్యలు ఉన్నాయని ఆమె విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం బాలికల గురుకులాలకు కోట్లాది రూపాయలు వెచ్చించి వసతులు సమకూర్చుతుందని, అందుకు ఉపాధ్యాయులు విద్యార్థినులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వారిని కంటికి రెప్పలా కాపాడుకోవాలన్నారు. దాంతో పాటు విద్యారంగంలో కూడా విద్యార్థినులు చక్కగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జర్నలిస్టు పేరుతో వసూళ్లకు పాల్పడుతున్న వారిని కట్టడి చేయాలి



ఎమ్మెల్యే కృష్ణారావుకు వినతిపత్రం ఇస్తున్న జర్నలిస్ట్ సంఘం నాయకులు

కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 28 : జర్నలిస్టుల పేరుతో వసూళ్లకు పాల్పడుతున్న రాజకీయ నాయకులు, జీహెచ్ఎంసీ అధికారులను కట్టడి చేయాలని కూకట్‌పల్లి,శేరిలింగంపల్లి ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీతో పాటూ కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేశ్, జనసేన ఇన్‌చార్జి ముమ్మారెడ్డి ప్రేమ్‌కుమార్, బీజేపీ రాష్ట్ర నాయకుడు మాధవరం కాంతారావుకు కూకట్‌పల్లి ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో వేర్వేరుగా వినతిపత్రాలు అందజేశారు. జర్నలిస్ట్‌లకు డబ్బులివ్వాలని రాజకీయ నాయకులు భవన నిర్మాణాదారులను బెదిరిస్తూ వసూళ్లకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ నాయకులు, అటు జీహెచ్ఎంసీ అధికారులను కట్టడి చేయాల్సిన అవసరం ఉందని కోరారు. దీనికి ఆయా పార్టీల నాయకులు సానుకులంగా స్పందించి.. జర్నలిస్ట్‌లకు అన్ని విధాలుగా సహకరిస్తామన్నారు. కార్యక్రమంలో జర్నలిస్ట్ సంఘం జిల్లా అధ్యక్షు డు గడ్డమీది బాలరాజు, రాష్ట్ర నాయకులు తొట్ల పరమేశ్, ఆర్.కె.దయాసాగర్, మామిడాల రవీందర్‌రెడ్డి ఉన్నారు.

PUBLIC NOTICE

This is to inform all the concerned that our client is intending to purchase the Land Residential Plot admeasuring **213 Square Yards** equivalent to 178.00 Square Meters on Residential Plot bearing No. 81, belonging to **Sri Sudagani Sai Siva Rama Krishna, S/o. Sri S.Buchaiah and Smt. Sudagani Sanjana, W/o. Sudagani Sai Siva Rama Krishna** in Sy.No. 55, situated at Vampuguda, Kapra, under GHMC, Kapra Circle and Mandal, Medchal-Malkajgiri District, Telangana State. Any person having any claim, right, interest over the said land or having any objection to the proposed sale transaction may lodge such claims, rights or objections in writing with the undersigned within 7 days from today. Our client shall otherwise proceed with the proposed purchase of the said land and register the Sale Deed. Any objections/claims received thereafter will not be considered or be binding on our client.

Sd/- A.S. BHASKAR GIRI, Advocate
Off: 12-10-406/26, Sitafalmandi,
Secunderabad-500 061,
Cell: 9885591842.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్ షానాజ్ బేగం, భర్త: షేక్ అజీమ్, నివాసం: ఇం.నెం. 12-1-974/ఎ, నార్త్ లాలాగూడ, సికింద్రాబాద్-500 017 గారు, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, కీసర మండలం, నాగారం మున్సిపల్/రెవెన్యూ పరిధిలోని సర్వే నెం. 92లో గల ప్లాట్ నెం. 134, విస్తీర్ణం 200 గజాల స్థలాన్ని శ్రీమతి ఎల్.కళ్యాణి, భర్త: ఎల్.సంతోష్, నివాసం: శషాంక్ ఎన్‌క్లేవ్, దమ్మాయిగూడ, కీసర మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా గారి వద్ద నుండి దస్తావేజు నెం. 4059/2017, సబ్-రిజిస్ట్రార్ కీసర ద్వారా కొనుగోలు ఒప్పందం కుదుర్చుకొని ఉన్నారు. దీనికి హద్దులు: ఉత్తరం: 33 ఫీట్ల రోడ్, దక్షిణం: ప్లాట్ నెం. 93, తూర్పు: ప్లాట్ నెం. 135, పడమర: ప్లాట్ నెం. 133 గలవు. ఇట్టి స్థలంపై ఎవరికి ఎలాంటి ఆక్షేపణలు ఉన్నా ఈ క్రింది అడ్రస్‌కు 7 రోజులలో తెలుపగలరు. లేనిచో, నా క్లయింట్ ఈ ప్లాట్ సరియైనదిగా భావించి కొనుగోలు విషయంలో ముందుకు కొనసాగుతారు. తరువాత వచ్చే ఆక్షేపణలు స్వీకరించబడవు.

సం/- ఎల్.నరేష్ బాబు, అడ్వకేట్
ఇం.నెం. 4-70/16, ఈస్ట్ గాంధీనగర్, నాగారం, కీసర మం॥, రంగారెడ్డి జిల్లా,
సెల్: 9177558183, 9347025494.